## INVEST IN OUR PLANET

Our living planet is facing challenges like loss of biodiversity, resource depletion, climate change, pollution, and desertification. And our ecological footprint is growing large year by year. The Earth Day 2022 theme calls to "Invest In Our Planet". The call pronounces use all the resources to recover the planet earth from devastation and destruction…

- The time is short to restore nature and build a healthy planet for our children and their children.
- This is the moment to change it all - the business climate, the political climate, and how we take action on climate.
- It is the time to preserve and protect our health, our families, our livelihoods… together; we must invest in Our Planet.
- A green future is a prosperous future.
- We need to build a green and sustainable economy.
- We need to act boldly, innovate broadly, and implement equitably.
- We go for the green economy
- Government shall turn to the sustainable development paradigm.
- People of the earth have to leave in harmony with nature and background ecosystems.

## CONTACT US

**Council for Green Revolution,**
#8-189/4. Kongara Raviryal,
Exit No. 13, ORR, Maheshwaram Mandal,
Rangareddy District, Telangana, India,
PIN Code – 501510.

Email: contact@cgrindia.org
Website: www.cgrindia.org
Phone: 9676957000

## 12 YEARS ENVIRONMENTAL JOURNEY OF COUNCIL FOR GREEN REVOLUTION

- Founded on Earth Day 22 April 2010 to work for environmental protection and nature-centric sustainable development.
- So far facilitated planting 3.6 million saplings by involving 11 lakh govt. high school children in Telangana and Andhra Pradesh states.
- Founded Greens' Alliance for Conservation of Eastern Ghats in 2011 and published "Eastern Ghats Environment Outlook" which was released by Sri Pranab Mukherjee, Former President of India in 2019.
- The Earth Center was founded to nurture earth leadership and organized the Conference o People on Climate Change in 2021.
- Received Haritha Mithra Award from Govt. Telangana in 2016 & '17.
- Recipient of Justice Kuldeep Singh National Award in 2017.
- GCR's work was included 5th class science text in 2013.

## PLEDGE

**"I always care and respect mother Earth. It's my solemn duty to conserve nature. It's my responsibility to preserve the integrity and health of our planet for generations to come. I shall contribute to the best of my ability for mitigation of climate change, saving biodiversity and strive for sustainable development."**

## MAKE A DIFFERENCE

- Educate, sensitize and promote earth consciousness
- Plant saplings and protect old trees
- Conserve water, soils, electricity..
- Protect biodiversity.
- Observe earth day in a big way...
- Take the pledge to restore the earth
- For everyone, for everything on earth, we must commit to the restoration of the earth every day…

# COUNCIL FOR GREEN REVOLUTION

*An Environmental Organisation*

*Celebrates*

# EARTH DAY

## INVEST IN OUR PLANET

22 APRIL 2022

## ABOUT EARTH DAY

April 22 each year marks the anniversary of the birth of the modern environmental movement. It is the largest civic event in the world, celebrated simultaneously around the globe by people of all backgrounds, faiths and nationalities. Observance of the Day broadens the base of support for environmental programs, rekindles public commitment and builds community activism around the world through a broad range of events and activities. More than a billion people participate in campaigns every year through over 22,000 organizations in 193 countries. First earth day achieved a rare political alignment, enlisting support from Republicans and Democrats, rich and poor, city slickers and farmers, tycoons and labour leaders. The first Earth Day led to the creation of the Environmental Protection Agency in the USA and acts such as Clean Air, Clean Water, and Endangered Species. Further, it inspired environmental movements elsewhere in the world. The Day is observed focusing on a pertinent theme every year and this year Earth Day calls to "Invest in Our Planet." Council for Green Revolution has been observing Earth Day every year since its founding. On this Earth Day, our call and appeal are to observe the day and promote earth consciousness. Join the cause; let us all be Earth champions, together, for everyone, everything and every day…

**"You cannot get through a single day without having an impact on the world around you. What you do makes a difference and you have to decide what kind of a difference you want to make. " - Jane Goodall**



## పుడమిని పునరుద్ధరించుకునేందుకు శక్తియుక్తులు వెచ్చిద్దాం

2022 ధరిత్రీ దినోత్సవం “పుడమిని పునరుద్ధరించుకునేందుకు శక్తియుక్తులు వెచ్చిద్దాం” అనే అంశంపై జరుపుకోబడుతున్నది . నేడు భూమాత అనేక పర్యావరణ సంక్షోభాలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నది.. భూమిపై జీవవైవిధ్యం, సహజ ప్రాకృతిక వనరులు క్రమంగా తరిగిపోయి ఎడారికరణ, కాలుష్యం పెరిగిపోయి, వాతావరణ మార్పులు వివిధ రూపాలలో నిత్యం ప్రజాజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. ప్రకృతిపై మానవ చర్యల యొక్క ప్రభావం రోజురోజుకి గణనీయంగా పెరిగిపోతున్నది. ఈ విపరిణామాలను దృష్టిలో పెట్టుకొని 2022 ధరిత్రీ దినోత్సవాన్ని “పుడమిని పునరుద్ధరించుకునేందుకు శక్తియుక్తులు, ఆర్థిక , రాజకీయ, సామాజిక వనరులు అన్నింటినీ మానవజాతి కలిసికట్టుగా వెచ్చిద్దాం” అనే పిలుపుతో జరుపుకుంటున్నాం. ఈ ధరిత్రీ దినోత్సవం గుర్తు చేస్తున్న మరికొన్ని అంశాలు:

* ప్రకృతిని పునరుద్ధరించుకోవడానికి మరియు వచ్చే తరాలకు ఆరోగ్యకరమైన, నివాస యోగ్యమైన భూ గ్రహాన్ని అందించేందుకు మనకు అతి తక్కువ సమయం మాత్రమె మిగిలి ఉంది.
* మానవజాతి మొత్తం కార్యాచరణకు పూనుకోవాల్సిన సమయమిది. మనందరి ఆరోగ్యం, మన కుటుంబాల సంక్షేమం, మన జీవనోపాధులు, భవిష్యత్తు అన్నింటినీ కాపాడుకోవాలంటే భూమి పరిరక్షణకు మన శక్తి సామర్థ్యాలు, విచక్షణ, వనరులు అన్నింటినీ వెచ్చించాల్సిన ఆవశ్యకత ఉన్నది.
* ఎందుకంటే సుస్థిరమైన హరిత భవిష్యత్తే మనకు నిజమైన, సుభిక్షమైన భవిష్యత్తు.
* ఇందుకోసం సుస్థిర హరిత ఆర్థిక వ్యవస్థని నిర్మించుకోవాలి.
* మనందరం ఎంతో ఉత్తేజంతో స్ఫూర్తిదాయకంగా, విలక్షణంగా అందర్నీ పరిగణలోకి తీసుకొని ఈ హరిత మార్గంలో ముందుకు వెళ్ళాల్సిన అవసరం ఎంతగానో ఉంది.
* ప్రభుత్వాలు సుస్థిరాభివృద్ధి మార్గాన్ని అనుసరించాలి. వ్యాపార వర్గాలు కాలుష్యరహిత ఉత్పత్తులు, లావాదేవీలు జరపాలి.
* ప్రతి మనిషి ప్రకృతి హితంగా పర్యావరణ స్పృహతో జీవించాలి.

## సంప్రదించండి

కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్,
#8-189/4. కొంగర రావిరాల, ఎగ్జిట్ నెం. 13,
ఓ.ఆర్.ఆర్ , మహేశ్వరం మండలం,
రంగారెడ్డి జిల్లా, తెలంగాణ, ఇండియా.
పిన్ కోడ్ – 501510.

ఈమెయిల్ : contact@cgrindia.org,
వెబ్ సైట్ : www.cgrindia.org,
ఫోన్: 9676957000

## కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ పర్యావరణ సంస్థ 12 ఏళ్ళ హరిత ప్రస్థానం

* కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ (సి.జి.ఆర్) 22 ఏప్రిల్ 2010 ధరిత్రీ దినోత్సవం రోజున ప్రారభిచబడినది.
* ఈ సంస్థ పర్యావరణ చైతన్యానికి, ప్రకృతి పరిరక్షణకు, సుస్థిరాభివృద్ధి సాధన కొరకు కృషి చేస్తున్నది.
* గత 12 సంవత్సరాలలో 11 లక్షల మంది ప్రభుత్వ పాఠశాల విధ్యార్థుల భాగస్వామ్యంతో సుమారు 36 లక్షల మొక్కలు నాటించడం జరిగింది.
* 2011 సంవత్సరంలో “తూర్పు కనుమల పరిరక్షణ పర్యావరణ వేదిక”ను స్థాపించి తద్వారా 2019 సంవత్సరంలో “తూర్పు కనుమల పర్యావరణ నివేదిక” ప్రచురించి భారత మాజీ రాష్ట్రపతి శ్రీ ప్రణబ్ ముఖర్జీ గారి చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది.
* సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధన కోసం కడ్తాల్ మండలం, అన్మాస్ పల్లి గ్రామంలో “ది ఎర్త్ సెంటర్ ” పేరుతో పర్యావరణ నాయకత్వ శిక్షణా కేంద్రాన్ని నెలకొల్పడం జరిగింది.
* 2013 ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ కార్యక్రమాలను 5వ తరగతి సామాన్యశాస్త్రం పుస్తకంలో పాఠ్యాంశం చేర్చబడింది.
* 2016, 2017 సంవత్సరాలలో 2 పర్యాయాలు తెలంగాణ ప్రభుత్వంచే “హరితమిత్ర” అవార్డును అందుకోవడం జరిగింది.
* 2017 సంవత్సరంలో క్యాపిటల్ ఫౌండేషన్ ఢిల్లీ వారిచే జస్టిస్. కుల్దీప్ సింగ్ జాతీయ పురస్కారాన్ని అందుకోవడం జరిగింది.

## ప్రతిజ్ఞ

“సకల జీవారాశులకు, మానవాళికి ఆవాసమైన భూమాత పట్ల గౌరవాన్ని, బాధ్యతను కలిగి ఉంటానని, ప్రకృతిని దైవంగా భావించి, గాలి, నీరు, నేల, జీవావరణ, పర్యావరణ వ్యవస్థల, పరిరక్షణకు కృషి చేస్తానని, కాలుష్య రహిత, పచ్చని సుస్థిర ప్రపంచం కోసం సర్వదా పాటుపడతానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.”

## మార్పు కు శ్రీకారం చుట్టండి

* ధరిత్రీ పరిరక్షణకు ప్రజలందరినీ ముఖ్యంగా యువతీయువకులను, బాలబాలికలను చైతన్య పరచండి.
* మొక్కలు నాటండి మరియు స్థానిక వృక్ష జాతులను కాపాడండి.
* జీవావరణాన్ని పరిరక్షించండి.
* మీ ప్రాంతాలలో ధరిత్రీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోండి.
* నెల, నీరు, విద్యుత్తు మరియు ఇతర వనరులను కాపాడండి.
* పుడమి పునరుద్దరణకు ప్రతిజ్ఞ పూనండి.
* ప్రతి రోజు పర్యావరణ స్పృహతో మెలగండి.

## కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్

### పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో

# ధరిత్రీ దినోత్సవం

పుడమిని పునరుద్ధరించుకునేందుకు
శక్తియుక్తులు వెచ్చిద్దాం

**22 ఏప్రిల్ 2022**

## ధరిత్రీ దినోత్సవం గురించి

మనకు అనేక పండుగలున్నాయి. పుట్టిన రోజు వంటి సందర్భాలను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటాం. సకలచరాచర జీవరాశికి ఆధారభూతమైన అవని తల్లిని గౌరవిస్తూ ధరిత్రీ దినోత్సవం జరుపుకోవాలని, అనేక పర్యావరణ సమస్యలు తలెత్తుతున్న తరుణంలో భూమాత పరిరక్షణ ఒక ఉద్యమంలా సాగాలని నడుం బిగించిన గెలార్డ్ నెల్సన్ (అమెరికన్ పార్లమెంట్ సభ్యుడు) 22 ఏప్రిల్ 1970లో ఈ కార్యక్రమాన్ని ఆరంభించాడు. గత 45 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం ఒక కొత్త అంశంపై ప్రజలను చైతన్య పరుస్తూ ఈ కార్యక్రమం నిరంతరాయంగా సాగుతున్నది. ఆధునిక పర్యావరణ ఉద్యమానికి ఈ కార్యక్రమం ఊతమిచ్చిందని చెప్పవచ్చు. మొదటి ధరిత్రీ దినోత్సవానికి అన్యూహ్య స్పందన వచ్చింది. దాదాపు 2 కోట్ల మంది అమెరికన్లు పార్కులు, వీధులు, కళాశాలలకు చేరి ఆరోగ్యకరమైన మరియు సుస్థిరమైన పర్యావరణం కోసం నినదించారు. దేశ విధానకర్తల్ని, నాయకత్వాన్ని కదిలించేలా మొదటి ధరిత్రీ దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి వచ్చిన అనూహ్య స్పందనతో ప్రతి సంవత్సరం ఏప్రిల్ 22న ధరిత్రీ దినోత్సవం విభిన్న అంశాలపై దృష్టి పెడుతూ జరుకోబడుతుంది. మొదటి ధరిత్రీ దినోత్సవం రిపబ్లికన్లు, డెమోక్రాట్లనందరనీ రాజకీయాలకతీతంగా ఏకతాటిపైకి తీసుకువచ్చింది. అలాగే పేద, ధనిక; పట్టణ, (గ్రామ; రైతులు, వ్యాపారులు: కార్మికులు, పారిశ్రామికవేతలందరినీ ఏకోన్ముఖం చేసింది. మొదటి ధరిత్రీ దినోత్సవం అమెరికా పర్యావరణ పరిరక్షణ విభాగం (EPA)) ఏర్పాటుకు దారితీసింది. అలాగే శుద్ధమైన నీరు, గాలి, అంతరిస్తున్న జీవజాతుల చట్టాలను ఏర్పరచటం జరిగింది. గత 12 సంవత్సరాలుగా కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంస్థ ధరిత్రీ దినోత్సవాన్ని జరుపుకుంటూ.. పర్యావరణ చైతన్యానికి కృషి చేస్తున్నది.మీరు కూడా ఈ సదాశయంలో పెద్ద ఎత్తున పాల్గోవాలని పిలుపునిస్తుంది.

> “ఈ భూమిపై ప్రకృతిని ఏదో ఒక రూపంలో ప్రభావితం చేయకుండా ఒక్కరోజు కూడా మనకు గడవదు. మన ప్రతి చర్య ప్రకృతిలో ఏదో ఒక మార్పుకు దారితీస్తుంది. అందుకని మనం ఎలాంటి మార్పును కోరుకుంటున్నామో నిర్ణయించుకొని మెలగాలి.” – జేన్ గూడాల్

